నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వరంగల్ హనుమకొండ

శనివారం 2 డిసెంబర్ 2023
SATURDAY, DECEMBER 2, 2023
WARANGAL HANUMAKONDA
పేజీలు : 8
PAGES



ఎనుమాముల మార్కెట్ యార్డు ఆవరణలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం

## కౌంటింగ్‌కు ముమ్మర ఏర్పాట్లు

- పనుల్లో నిమగ్నమైన అధికార యంత్రాంగం
- రేపు ఉదయం 8 గంటలకు ప్రారంభం
- ముందుగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు
- సిబ్బందికి నేడు ఎనుమాములలో శిక్షణ

8


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

సెంటర్ స్ప్రెడ్‌లో..

# భారీ మెజార్టీతో గెలుస్తా

మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ ఖాయం

### నా గెలుపు కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు : చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

సీఎం కేసీఆర్, నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ఐదోసారి భారీ మెజార్టీతో గెలుస్తానని వరంగల్ పశ్చిమ అభ్యర్థి, చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ధీమాగా చెప్పారు. అలాగే రాష్ట్రంలో కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని పేర్కొన్నారు. శుక్రవారం ఆయన బాల సముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడారు. తన కోసం అలుపెరగకుండా కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని.. అలాగే గెలుపు కోసం కృషిచేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. - హనుమకొండ, డిసెంబర్ 1



## పోలింగ్‌లో కోనాపురం ఫస్ట్

వరంగల్ జిల్లాలోనే టాప్

- నర్సంపేట నియోజకవర్గంలోని 196వ కేంద్రంలో 96.20 శాతం పోలింగ్
- నల్లబెల్లి మండలం బుచ్చిరెడ్డిపల్లెలో 96.19 శాతం
- వర్ధన్నపేటలో 95.60 శాతం పోలింగ్‌తో అగ్రభాగాన అమ్మవారిపేట
- వరంగల్ తూర్పులో ఖిలావరంగల్ టాప్

2


స్టేషన్‌ఘన్‌పూర్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడుతున్న కడియం శ్రీహరి

# వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

### మూడోసారి కేసీఆరే ముఖ్యమంత్రి

- స్టేషన్ ఘన్‌పూర్‌లో గెలిచిన పార్టీయే రాష్ట్రంలో అధికారంలోకి వస్తది
- 1957నుంచి ఇదే రిపీట్
- ఇక్కడ బీఆర్ఎస్ విజయం ఖాయం
- బీఆర్ఎస్ శ్రేణులు శక్తికి మించి పనిచేశారు
- వారిని కంటికిరెప్పలా కాపాడుకుంటా
- స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

'ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ భారీ విజయం సాధిస్తుంది.. మళ్లీ కేసీఆరే మూడోసారి ముఖ్యమంత్రి అవుతున్నారు' అని బీఆర్ఎస్ స్టేషన్ ఘన్‌పూర్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో గెలిచిన పార్టీయే రాష్ట్రంలో అధికారం చేపడుతుందని, 1957 నుంచి ఇలానే జరుగుతూ వస్తున్నదని చెప్పారు. ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులతో కలిసి స్టేషన్‌ఘన్‌పూర్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. - స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 1

మధ్య పేజీలో

## నిర్లక్ష్య డ్రైవింగ్‌కు నిండు ప్రాణం బలి

- బైక్ ఎక్కుతున్న మహిళను ఢీకొట్టిన కారు
- దవాఖానకు తరలిస్తుండగా మృతి.. దర్గా రోడ్డులో ఘటన
- న్యాయం చేయాలని పోలీస్‌స్టేషన్‌ను ముట్టడించిన బంధువులు
- ఫాతిమానగర్‌లో రాస్తారోకో.. 4 గంటలకు పైగా ట్రాఫిక్ జాం
- ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు
- వాహనాలను కడిపికొండ మీదుగా మళ్లించిన పోలీసులు

2


కవిత (ఫైల్)

## ఓట్ల వివరాలు స్పష్టంగా చూపించాలి


కాశీబుగ్గ : స్ట్రాంగ్‌రూంలో భద్రపరిచిన ఈవీఎంలు, వీవీ ప్యాడ్స్‌ను పరిశీలిస్తున్న వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి ప్రావీణ్య

- కౌంటింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వర్తించాలి
- ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలి
- కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలి
- వరంగల్, హనుమకొండ జిల్లాల ఎన్నికల అధికారులు ప్రావీణ్య, సిక్తా పట్నాయక్
- ఎనుమాముల మార్కెట్‌లో ఓట్ల లెక్కింపు ఏర్పాట్ల పరిశీలన

8